Regd. No. H.NL. 13 విడిప్రతి 60 పైసలు 2-10-1981 శుక్రవారం

రంగమహల్ లో
నేడే చూడండి!
నవన్ ఇంటర్నేషనల్

ఓ అమ్మకథ (కలర్)

నూతన్ ప్రసాద్ - శారద
నటించిన చిత్రం.
విఘ్నేశ్వర పిక్చర్స్ రిలీజ్

# జమీన్ రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడుగారు

సంపుటి 52 సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి సంచిక 40

VIMAL
SUITINGS
SHIRTINGS
modern
stores
TRUNK ROAD,
NELLORE
PHONE : 421, 1553

# జై ప్రజాభవన్ నుంచి గాంధీభవన్ కు....

జై ప్రజాభవనం నుంచి రంగం గాంధీ భవనానికి మారింది. కోవ ప్రభాకరరావు ఖమ్మం ఎం. ఎ. అజీజ్ వలె ముఖ్య మంత్రికి కీలుబొమ్మగా వుండదని, అంజయ్య అడించినట్లు తైతక్క లాడదని అందరూ అనుకుంటున్నారు. రాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షుడికి రోగదశేపిడిచిన శక్తి కోవ తెస్తారంటున్నారు. దీనికంతటికి కారణం, అమ్మ స్వయంగా పిలిచి, కోవకు పట్టంగట్టడమే. పైగా పి. వి. నరసింహారావు దీవెనలు వున్నవి. ఇందిరాగాంధీ రాజకీయం తెలిసినవారి ప్రకారం అంజయ్య వని అయిపోయిందన్నమాట. ముఖ్య మంత్రిగా కోవ అయినా ఆశ్చర్యంలేదంటున్నారు. అంజయ్యను పెట్టుకొని ఎన్నికలు జరిపే ప్రశ్న లేదుగనుక, మార్గాంతరాలు వెతుకుతూ, కోవను నిర్ణయించారంటున్నారు. అతిశ్యకారనే పార్టీ పటిష్టత, నాయకత్వ మార్పు. అంతా సవ్యంగా వుంటే ఎన్నికలు జరుగుతాయన్నమాట కనుకనే కార్పొరేషన్ ఎన్నికలు, మార్కెట్ కమిటీ ఎన్నికలు తాత్కాలికంగా ఆపేయమంటున్నారు.




అంజయ్య నుంచి కోవకు....?

రోగద చెన్నారెడ్డిని తొలగించదలచినప్పుడు, మహూర్తంపెట్టిన సందాయకి ఎన్నికలు అనిందిన విషయం గుర్తుకు తెచ్చుకుంటే సరి. బొమ్మనకుండా, సూచనప్రాయంగా చెప్పే. కేంద్రం తీరు యిది. అంజయ్య యీ విషయం గ్రహించాడా? ఏమో! నగరిలో వున్నవారికి యీ విషయాలు ఒక పట్టాన తెలియవు చట్టూ వున్న గ్రహాలు అవగాహన కానివ్వవు. ముఖ్యంగా కేశవరావు. ప్రభాకర రెడ్డివంటి వారుంటే ఓగిపోయే వరకూ అంతుబట్టదు. పొడ్చే తోశయ్యవంటివారికి చిక్కేఅనూవ కాంగ్రెస్ పార్టీ కోశాధికారి. అంజయ్యకు సన్నిహితుడు ఉభయుకళలో వేగా వ్యవహరించడం కష్టం. నటించాల్సిందే. సెప్టెంబరు 29 న మార్కె

## కేంద్రం సంకేతాన్ని అర్థం చేసుకొన్నాడా అంజయ్యా?

టి.గ సంఘాలు నియామకాలు చేయాలని, జాబితాలు సిద్ధంచేసి అందరికి

-కొరవ 7 వ పేజీలో



# అభినందనలు

పరిపాలనా రంగంలో అనుభవపరులు
ప్రజాసమస్యలు కూలంకషంగా ఎరిగినవారు
ఆడంబరాలు లేని ఆదర్శవంతులు

## శ్రీ శ్రీరామ మాలకొండయ్య

నెల్లూరు మునిసిపల్ కౌన్సిల్ ఛైర్మెన్



పట్టణాభివృద్ధే ధ్యేయంగా
ప్రజా సమస్యలే పరమావధిగా యెంచిన
నవతరం ప్రతినిధి, యువతరం పెన్నిధి

## శ్రీ ఆనం వివేకానంద రెడ్డి

నెల్లూరు మునిసిపల్ కౌన్సిల్ - వైస్ ఛైర్మెన్ గా

ఎన్నికైన సందర్భంలో
నా హార్దికాభినందనలు.

జి. గోపాలయ్య
ప్రొప్రయిటర్ : మురళీకృష్ణ హోటల్స్ - నెల్లూరు.

# వరికి అవసరమైన ఎరువులు-వాటినిసక్రమంగాఉపయోగించేవిధం

డాక్టర్ కె. మురళీధరన్ ★ A డి. తిమ్మారెడ్డి

వరిపంటలో క్రమబద్ధమైన పరిశ్రమ, అధిక దిగుబడి సాధించాలంటే పైరుకు కావలసిన పోషకపదార్థాలను ఆహారాన్ని బట్టి క్రమమైన నిష్పత్తిలో, కావలసిన మోతాదులలో వేయుట ఎంతైనా అవసరము. భూమిలో సత్తువ ఒక పొలానికి మరొక పొలానికి చాలాతేడా వుండవచ్చును. ఎరువుల మోతాదులను పైరు పెరుగుదలను గమనించినాటి మంచిఫలితాన్ని పొందవచ్చును.

## పోషక పదార్థాలు

పోషకపదార్థాలను పైరు ఉపయోగించుకొనుటవలన ప్రతిసంవత్సరం ఈ పదార్థాలు భూమిలో తగ్గుతూ వుంటాయి. పంటదిగుబడి ప్రతిసంవత్సరము నిలకడగాయుండవలెనంటే యీ పోషకపదార్థముల తరుగుదలను ఎప్పటికప్పుడు భర్తీచేయవలయును ఏదైనా ఒక పోషకపదార్థం అధికంగా అందిస్తే యింకొక పోషకపదార్థం లోపమునకు దారితీయవచ్చును. అందువలన నత్రజని, భాస్వరం, పొటాష్ మొదలగు ఎరువులను క్రమమైన నిష్పత్తిలో వాడాలి.

## నత్రజని

వరిపైరుకు నత్రజని ఎరువు పైరు పెరుగుదల దశనుండి దుబ్బుచేసే దశకు వచ్చేవరకు చాలాఅవసరం. గింజ గట్టి పడువరకుకూడా నత్రజనిని తగుపాళ్ళలో పైరుతీసుకొనును. నత్రజని వేయుట వలన పైరుఆకుపచ్చరంగుకుమారి బాగుగా ఎదిగి ఎక్కువదుబ్బుచేయుటకు దోహదంచేయును వరివెన్నులలోని గింజలు బాగుగాఎదిగి గింజల నాణ్యత పోషక పదార్థాల విలువలను అధికంచేయును.

## భాస్వరం

పైరులన్నింటికి భాస్వరం ఎరువు తగుమోతాదులలో అవసరం. భాస్వరం వలన మొక్కవేరు ఎక్కువగాలోతికి, ఎక్కువ ఆహారాన్ని గ్రహించి, ఆరోగ్యంగా దృఢంగా పెరుగుటకు ఉపయోగపడును. కొంతవరకు నీటియెద్దడిని తట్టుకొనగలుగు శక్తిని మొక్కలో కలుగజేయును. పూతత్వరగా సమానంగా వద్యులకు సహాయపడును. పంట త్వరగా పక్వదశకు వచ్చుటకుకూడా దోహదంచేయును ఏదశలోనైనా పైరు పెరిగినప్పటికిని దిగుబడి తగ్గకుండా సహకరించి గింజ నాణ్యతను అభివృద్ధి చేయును. ఇంతేకాక చలికాలంలో పెరిగే మొక్కలకు చలికితట్టుకొనేశక్తినిచ్చి అధికోత్పత్తికి దోహదంచేయును.

## పొటాషియం

ఈ పోషకపదార్థం పైరు పెరుగుదలకు, ఎక్కువ దుబ్బుచేయుటకు, గింజ పరిమాణం తూకం ఎక్కువచేయుటకు, మొక్కలలోని కణముల అభివృద్ధిపరచి దృఢపరచి వాతావరణంలోని మార్పులకు, చీడపీడలకు తట్టుకొను శక్తిని కలుగజేసి గింజ నాణ్యతను అభివృద్ధిపరచి అధిక దిగుబడికి దోహదంచేయును.

## సూక్ష్మపోషక పదార్థాలు

కొన్ని ప్రాంతాల పైరులలో నత్రజని భాస్వరం పొటాష్ ఎరువుల వాడినను పైరుసరిగ పండకపోవుటకు కారణము సూక్ష్మ పోషకపదార్థముల కొరతయే ఈ పోషకపదార్థములలో వరి, క్యాల్షియం, సల్ఫర్ యెక్కువ మోతాదులలో తీసుకొనును. అదేవిధంగా జింకు, మాంగనీస్ మరియు మెగ్నీషియం కూడా తగినంతపాళ్ళలో తీసుకొనును. ఇవి తగినన్ని పాళ్లలో మొక్కకు లభ్యము కాకపోయినచో కొరత ఏర్పడును ఈ కొరతకు కారణం ఎన్. పి. కె. (నత్రజని, భాస్వరం, పొటాష్) అధిక మోతాదులలో వాడుట, పలుపంటల కార్యక్రమాలు అవలంబించుట మొదలగునవి జింకు లోపం రాష్ట్రమంతటావున్నది ముఖ్యంగా అధికదిగుబడి రకాలు జింకు లోపమును భరించలేవు. వరిపైరు నాటిన తర్వాత ఆకులు పండబారి పసుపురంగుగా యుండి క్రమంగా అంచులు తుప్పు రంగుగామారి పెరుగుదలసరిగాలేక దుబ్బు కట్టకపోయేకూడా పైరులో జింకులోపమని గమనించాలి.

## పోషకపదార్థాలు- వరి తీసుకొనగలశక్తి

100 కిలోల ధాన్యం మరియు గడ్డి పండుటకు 1.2 కిలోల నత్రజని, 0.6 కిలోల భాస్వరం, 1.6 కిలోల పొటాషియం తీసుకొనునని భారత వ్యవసాయ పరిశోధనాసంస్థ పరిశోధనలవలన తేలినది.

సుమారు 80 కిలోల నత్రజని, 30-40 కిలోల భాస్వరం, 30-75 కిలోల పొటాష్ ఒక హెక్టారు (2½ ఎకరాల) భూమికి అవసరం. నీరు భూమిలో ఇంకుటవలన, డినైట్రిఫికేషన్ వలన (ఆవిరైపోవుట వలన) నీటిపారుదల భూములలో నత్రజని ఎరువునష్టం విపరీతంగా వుండును. చవుక భూములలో మరియు మురుగునీరు పోయే వసతిలేని భూములలో కాల్షియం అమ్మోనియం నైట్రేట్, (సి ఎ ఎన్.)

—కొరవ 11 వ పేజీలో



పొట్టరకాలు ఎక్కువ నత్రజని వేస్తేనే కాని హెచ్చుదిగుబడినియ్యలేవు అనునది సరిఅయిన అభిప్రాయంకాదు. క్రమమైన సాగునీర్వహణ పద్ధతులను అనుసరించి నత్రజని-భాస్వరం-పొటాష్ వాడి ఎంతో అధికదిగుబడి సాధించవచ్చును. నెల్లూరుజిల్లాలోని కొత్తమొలగొలకు రకాలయిన 9672 మరియు 9674 వరి వంగడాలకు పై పాఠాన్ని అనుసరించి

## నిమ్మతోటలు— ప్రస్తుతపరిస్థితి?

మంచినిమ్మచెట్లసాగు ఒకప్పుడు వేలంవెర్రిగా వుండింది, మెట్టప్రాంతాల రైతులకు ఈ తోటలే ఆదాయంగా వుండినాయి. కాని ఇప్పుడు నిమ్మతోటలపట్ల ఆకర్షణ తగ్గినట్లు కనపడుతుంది. ఆదాయంకూడా పూర్వంవలె లేదంటున్నారు. నిమ్మతోటలు. అందులోని నష్టాన్నిగూర్చి అనుభవజ్ఞులైన రైతులు వ్రాయగలిగితే ప్రకటిస్తాము.

—సంపాదకుడు, ఆ రై.


ఆ చిరునవ్వు వెనక రహస్యం?

మంచి అలవాట్లు మరి! మహికో పరిశోధనలో రూపొందించబడిన సంకర విత్తనాలే కావాలని కోరుకోవడంలాంటి అలవాట్లు, మహికో సంకర విత్తనాలతో పొలంనిండా పంటలు, జేబునిండా లాభాలు—నోటినిండా చిరునవ్వులు. మంచిలో మంచివి కొనండి—మహికో విత్తనాలు కొనండి.

ఉత్తమ విత్తనములు mahyco® విత్తనములు



తొందరగా పంటకు వచ్చే, ఎక్కువ పంటనిచ్చే, బూజు పట్టడం ఎదుర్కొనే mahyco® ఎమ్ బి ఎచ్-110 సంకర సజ్జలు

విప్లవాత్మకమైన ప్రత్తి పంటకోసం mahyco® ఎమ్ సి ఎచ్-1 ఎమ్ సి ఎచ్-11 సంకర ప్రత్తి

కేవలం 110 రోజుల్లో వచ్చే మంచి మొక్కజొన్న పంటకోసం mahyco® ఎమ్ ఎమ్ ఎచ్-1 సంకర మొక్కజొన్నలు

బ్రహ్మాండమైన జొన్న పంటకోసం mahyco® ఎమ్ ఎస్ ఎచ్-33 ఎమ్ ఎస్ ఎచ్-37 సంకర జొన్నలు.

మహారాష్ట్ర హైబ్రిడ్ సీడ్స్ కం. లిమిటెడ్
పోస్టు బాక్సు నం. 27,
సర్దార్ పటేల్ మార్గ్, జాలనా-431 203

TOM & BAY-8001-TEL



అన్నిచోట్లా ఋజువు కాబడిన మోటర్ స్టార్టరును ఎంచుకోండి

ఎల్ & టి ఎమ్ కె 1 డి ఓ ఎల్ స్టార్టర్. ఈ స్టార్టరు ఎన్నో, మరెన్నో ఫార్ములలోనూ పరిశ్రమలలోనూ బాగా పనిచేసేదిగా ఋజువైంది. ఇది భారతదేశంలో అత్యధికంగా కోరబడుతున్న స్టార్టరు. ఎల్ & టి టైప్ ఎమ్ కె 1 డి ఓ ఎల్ స్టార్టరు 7.5 హె. పి. గల మోటర్లదాకా పని చేస్తుంది. 15 హెచ్. పి. మోటర్లకు సరిపోయే స్టార్టర్లు కూడా దొరుకుతాయి.



తయారు చేయువారు : లార్సెన్ & టూబ్రో లిమిటెడ్

అథరైజ్డ్ స్టాకిస్టు:
రామక్రిష్ణయ్య ఇంజనీరింగ్ కో
మ్యూ టాకీస్ ఎదురుగా, నెల్లూరు 524 001

# అక్కినేని మరొక ఇరవయ్యేళ్లు నటిస్తాడట!

సెప్టెంబరు 20 తేది అక్కినేని నాగేశ్వరరావు జన్మదినం. 58 పూర్తయి, 59 లో ప్రవేశించారాయన.

వీటివల్ల నాగేశ్వరరావుకు వయసు నప్పలేదు. తెరమీద ఇప్పటికీ పాత్రలేవో యువకుడిమాదిరి చిందులేస్తూ, గెంతులేస్తూ అమ్మాయిలవెంట పరుగెత్తుతున్నాడంటే, ఆయన వయస్సును అయింటిన వారే మరి! చిత్రమేమిటంటే, ఆయన పాత్రలెన్ని యువకుడివేషంవేసినా, అరవైయేళ్ళ వృద్ధుడిపాత్ర ధరించినా, సహజంగా- యింకా చెప్పాలంటే సహజమైన రంగా- వుంటుంది. అందువల్లనే ఆయన యిన్నేళ్ల తెలుగు ప్రేక్షకుల హృదయాల్లో ప్రథమస్థానాన్ని నిలబెట్టుకోగల్గారు.

అభిమానుల ఆశీస్సులతో కానింకా ఇరవయ్యేళ్ళు జీవించగలనని అక్కినేని నమ్మకం. 'ప్రాణం వున్నంతవరకూ నటిస్తాన'ని అంటున్నారు. అంటేమరొక యిరవయ్యేళ్ళన్నమాట; అంటే 77 ఏళ్ళు వచ్చేదాకా అన్నమాట! అప్పటిదాకా హీరోగానే నటిస్తారు! ఏమో యిప్పటి ఊపు చూస్తే నటించినా ఆశ్చర్యంలేదు.

అరవయ్యేళ్ళు దాటినా హీరోగా నటించిన వాళ్ళు చాలామంది వున్నారు. గ్రెగరీ పెక్ వగైరా హాలీవుడ్ నటులున్నారు, మన ఎం. జి. ఆర్. వున్నారుకదా! కాంతారావుకూడా అరవయ్యేళ్ళు దాటిన తర్వాత 'రో అంబే బారా హారో' లో హీరోగా నటించారు; అయితే, నాగేశ్వరరావు అట్లాకాదు. పడుచు యువకుడుగా, ఆటపాటల్లో అమ్మాయిలను ఏడిపించే కుర్రవాడుగా నటిస్తున్నారు. అదీ ఆయన ప్రత్యేకత.

## చంద్రశేఖరం సన్మానం

నట డాక్టర్ చంద్రశేఖరాన్ని సెప్టెంబరు 18 తేది మద్రాసు మ్యూజియం హాల్లో తమిళనాడు ప్రభుత్వం ఘనంగా సన్మానించింది. అంతకుముందు, 9 తేది నుంచి, ఆయన పేపర్లు, నాటక ప్రదర్శన వగైరాలను ప్రదర్శించిన ఎగ్జిబిషన్ కూడా ఏర్పాటుచేశారు. ఈ ప్రదర్శన

**సినిమా**

ఆసక్తికరంగాను, ఆకర్షణీయంగానూ వుంది.

డాక్టర్ చిత్తూరి సత్యనారాయణ అధ్యక్షించిన సభలో తమిళనాడు ప్రభుత్వ యువజన సంక్షేమశాఖ డైరెక్టరు శ్రీ యు ఎన్. నటరాజన్ చంద్రశేఖరాన్ని సన్మానించారు. తర్వాత చంద్రశేఖరం మోనోయాక్టింగ్ ప్రదర్శన జరిగింది. ప్రదర్శన మధ్యలో చంద్రశేఖరం మాజీ ఉపరాష్ట్రపతి జెట్టి, నెహ్రూ, టాగోర్ ఇందిరాగాంధీ, జాకీర్ హుస్సేన్ తదితరుల రూపాలలో రంగస్థలంమీద ప్రత్యక్షమై ప్రేక్షకుల్ని మంత్రముగ్ధుల్ని చేశారు. అన్నిటికంటె చెప్పుకోదగింది, సభ ప్రారంభంలో చంద్రశేఖరం ఎం.జి.ఆర్. వేషంలో 'పరకాయప్రవేశం' చేసి హాల్లో ప్రవేశించడం. ప్రేక్షకులు ఓ క్షణంసేపు ఆశ్చర్యంలో మునిగి, తర్వాత ఆనందంతో కరతాళధ్వనులు చేశారు.

ఈ ప్రదర్శన, సన్మానం వగైరాల వెనుక ఒక ఉద్దేశం వుంది. చంద్రశేఖరం యాభయ్యేళ్ళ నాటకానుభవాన్ని, కళానైపుణ్యాన్ని ఈనాటి సమాజానికి ఎట్లా వుపయోగించవచ్చునో ఒక నివేదిక తయారు చేయాలని తమిళనాడు ప్రభుత్వం సంకల్పించింది. అందుకోసం కమిటీనికూడా నియమించింది.

తమిళనాడు ప్రభుత్వమైనా చంద్రశేఖరం నాటకానుభవాన్ని భావితరానికి అందించడానికి పూనుకొన్నందుకు సంతోషించాలి. మన సర్కారువారికి ఆ ఆలోచనే రాలేదు. తనను ప్రభుత్వం గుర్తించడంలేదని చంద్రశేఖరం బాధపడుతుంటాడు. తన నాటకప్రయోగాలను, ప్రతిభను ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తూందని ఆయన వేదన వెల్లడిస్తుంటాడు. కళాకారుడు ప్రభుత్వం గుర్తింపుకోసం ఆరాటపడనవసరంలేదు; గుర్తించలేదని బాధపడనూ అక్కర్లేదు. ఐతే చంద్రశేఖరం నాటకప్రయోగాలను, మేకప్ ప్రతిభను భావితరాలకు ఉపకరించేందుకుకూడా మన ప్రభుత్వం ప్రయత్నించకపోవడం సిగ్గుచేటు!

## జయమాలినికి పెళ్ళట!

నగ్నసుందరి జయమాలిని పెళ్ళి చేసుకోబోతూందట! తంజావూర్ జిల్లాకు చెందిన యువకుడెవరో ముందుకొచ్చాడట. హేట్సాఫ్ టు దట్ బ్రేవ్ యంగ్ మాన్!

జయమాలిని పెళ్ళిచేసుకొని తెరమరుగైతే, ఆకారత శిర్పాకి బోలెడంత

- కొరవ 11 వ పేజీలో

# ప్రశ్నోత్తరావళి

**ఎస్. సాయినాథ్** నెల్లూరు

"తేనెటీగ" నటించిన రాంజీ మరే దైనా చిత్రంలో వున్నాడా?

★ అతని పేరు ఎక్కడా వినిపించటంలేదు.

**పి. స్నేహప్రియ** నెల్లూరు

డాక్టర్ సి. నారాయణరెడ్డిగారి చిరునామా తెలియజేస్తారా?

★ డాక్టర్ సి. నారాయణరెడ్డి, వివేక్ నగర్, చిక్కడపల్లి, హైదరాబాద్-20.

**టి. పార్థసారథి** ఊటుకూరు

"చిత్రభూమి' విశేషాలపై మోహనబాబు దౌర్జన్యం సహించరానిది. మీవంటి పెద్దలు జోక్యం కల్గించుకోవల్సిన అవసరం వుందంటాను.

★ పెద్దలు చాలామంది జోక్యం కలిగించుకున్నారు. ఇప్పుడు వ్యవహారం కోర్టులో వుంది.

**డి. జనార్దనరెడ్డి** పనుటోలు

ఎన్. టి. ఆర్. "తమ్ముడిపెళ్ళి-మామ భరతం" నిర్మించడం విరమించుకున్నారా?

★ ఆయన దగ్గర సిద్ధంగావున్న కథలు చాలా వున్నాయి. ఎప్పుడో ఒకప్పుడు తీస్తారు.

**సి. గోపాలకృష్ణ** గూడూరు

మాలతిమాన తమిళనటుడు భాగ్యరాజ్ తెలుగులో ఎప్పుడు నటిస్తారు, మాకోరిక ఎప్పుడు తీరుతుంది?

★ ఇప్పుడున్నవాళ్ళు చాలరా?

**డి. రత్నం** నెల్లూరు

'చండశాసనుడు'కు ఎన్. టి. ఆర్. దర్శకత్వం వహిస్తున్నారట, నిజమేనా?

★ నిజమే. ఇంకా ప్రారంభంకాలేదు.

**తూపిలి శంకర్** నెల్లూరు

నటశేఖర కృష్ణ చిత్రం సూరకోటాలాడితే చూడాలన్న అభిమానుల కోరిక నెరవేరదా?

★ మీలాగా ఆశించేవారుంటారు. కాని జరగవద్దూ?

**ప్రశ్నలు**
ఈ క్రింది చిరునామాకు పంపండి—
కొలను బ్రహ్మానందరావు
30, దొరస్వామి గ్రామణివీధి,
మద్రాసు - 600 024

**యం. శేఖర్** గూడూరు

కృష్ణంరాజు నటించే 'గువ్వలజంట' విడుదలెప్పుడు? కృష్ణంరాజు చిరునామా?

★ అక్టోబరులో విడుదల కావచ్చు. కృష్ణంరాజు గిరిరోడ్, మద్రాసు - 17.

**సి. జగన్మోహన్** నెల్లూరు

శోభనబాబు యింకా చిత్రనిర్మాత కాలేదు, ఎందువల్ల?

—కొరవ 11 వ పేజీలో






